Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 41] AMARAVATI, TUESDAY, 10th DECEMBER, 2019.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 10th December, 2019.

## L. A. BILL No. 41 of 2019.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH CHARITABLE AND HINDU RELIGIOUS INSTITUTIONS AND ENDOWMENTS ACT, 1987.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows,-

Short title and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Act, 2019.

(2) It shall be deemed to have come into force on and from the 12th September, 2019.

Amendment of section 96 Act No. 30 of 1987.

2. In the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, in section 96, in sub-section (1), in the opening paragraph, for the words, "nineteen members", the words "twenty nine members" shall be substituted.

Repeal of Ordinance No.4 of 2019.

3. The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2019 is hereby repealed.

**STATEMENT OF OBJECTS AND REASONS**

As per section 96(1) of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987, the Tirumala Tirupathi Devasthanams Board shall have consisting of not more than nineteen members.

Now, the Government have examined the number of TTDs Board members and felt that there is a need to appoint appropriate number so that there is a proper representation of persons who can contribute to more effective management of Board affairs.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments Act, 1987 (A.P. Act No.30 of 1987), suitably.

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2019 (A.P. Ordinance No.4 of 2019) was promulgated by the Governor on the 11th September,2019.

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**VELAMPALLI SRINIVASA RAO,**
MINISTER FOR ENDOWMENTS.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Second Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**VELAMPALLI SRINIVASA RAO,**

MINISTER FOR ENDOWMENTS

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, డిసెంబర్ 10వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 41వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (రెండవ సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది, 2019 సెప్టెంబర్, 12వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 యొక్క 96వ పరిచ్ఛేదపు, ఉపపరిచ్ఛేదము (1)లోని ప్రారంభ పేరాగ్రాపులో గల "పందొమ్మిది మంది సభ్యులు" అను పదములకు బదులుగా "ఇరవై తొమ్మిది మంది సభ్యులు" అను పదములను ఉంచవలెను. 96వ పరిచ్ఛేదమునకు సవరణ. 1987లోని 30వ చట్టము.

3. ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2019 ఇందు మూలముగా రద్దు చేయబడినది. 2019లోని 4వ అధ్యాదేశము రద్దు.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987లోని 96(1)వ పరిచ్ఛేదము ప్రకారము తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డులో పందొమ్మిది మందికి మించకుండా సభ్యులు ఉండెడివారు.

ప్రభుత్వము, టిటిడి బోర్డు సభ్యుల సంఖ్యను పరిశీలించి, బోర్డు వ్యవహారములను మరింత సమర్ధవంతముగా నిర్వహించుటకు తమ వంతు సహకారమును సమకూర్చే సరైన ప్రతినిధులతో కూడిన వ్యక్తులను తగినంత మందిని నియమించవలసిన అవసరమున్నదని ఇప్పుడు భావించింది.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూ మత సంస్థల మరియు ఎండోమెంట్ల చట్టము, 1987 (1987లో 30వ ఆంధ్రప్రదేశ్ చట్టము)ను తగు విధముగా సవరించడానికి ప్రభుత్వము నిర్ణయించినది.

శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, అప్పట్లో సమావేశములో లేనందుననూ మరియు పై నిర్ణయమును వెంటనే అమలుపరచవలెనని నిర్ణయించబడినందుననూ గవర్నరు, ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (సవరణ) అధ్యాదేశము, 2019 (2019లో 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 2019 సెప్టెంబరు, 11వ తేదీన జారీచేయడం జరిగింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశిస్తున్నది.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ధార్మిక మరియు హిందూమత సంస్థల మరియు ఎండోమెంట్ల (రెండవ సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

వెలంపల్లి శ్రీనివాసరావు,
దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.